అతని కోరిక

బాలగంగాధర తిలక్

"జ్యోతి" సచిత్ర మాస పత్రిక 1963 ఫిబ్రవరి సంచికతో ప్రారంభమైంది. సుప్రసిద్ధుల రచనలతో, కొంగ్రొత్త శీర్షికలతో, ఒక విలక్షణ పద్ధతిలో ఆ సంచిక తెలుగు పత్రికా ప్రపంచంలోనే ఒక కొత్త సంప్రదాయానికి మార్గదర్శకమైంది; పాఠక ప్రపంచంలోనే ఒక వినూత్న సంచలనం కలిగించింది.

ఆనాటి అంచనాలను బట్టి మేము ముద్రించిన ప్రతులు రెండు మూడు రోజుల్లోనే వెళ్ళిపోవడం, పెక్కుమంది పాఠక మహాశయులు తమకు "జ్యోతి" ప్రారంభ సంచికను పంపవలసిందని నాటినుంచి పదేపదే కోరుతూ వుండడం జరిగింది. వారి కోర్కెను మన్నించడం మాకు సాధ్యంకాలేదుగాని, ఈ దీపావళి ప్రత్యేక సంచికలో "జ్యోతి" ప్రారంభ సంచికలోని ఒక రచనను మచ్చుతునకగా ప్రచురిస్తున్నాము. ఇటీవలే దివంగతులైన శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ రచించిన ఈ కథను వారి స్మృతికి అంకితంగా పునర్ముద్రిస్తున్నాము.

లక్ష్మీమోహనరావు నిద్రనుంచి లేచాడు. లేచి భార్యకేసి చూశాడు. ఆమె యింకా నిద్రపోతోంది. ఆమెను లేపడం యిష్టం లేదతనికి. ఆమెతోపాటు ఎన్నో బాధలూ గాధలూ మేల్కొంటాయని అతనికి తెలుసు. అసలు నిద్రకన్న సుఖకరమైన స్థితి మరొకటి ఏమీ అతనికి ప్రపంచంలో కనపడలేదు. అర్ధాంగి అయిన ఆమెను ఆ సుఖాన్నుంచి దూరం ఎందుకు చెయ్యాలనుకున్నాడు. అతనికి నిద్ర అన్నా నోవకేన్ యింజక్షన్ అన్నా చాలా యిష్టం. ఇదివరకెప్పుడో తేలుకుట్టి అతనికి ఎంతో మంటలూ పోట్లూ ఎత్తినప్పుడు డాక్టరు ఆ యింజక్షను యిచ్చాడు. దాంతో పాదం తిమ్మిరెక్కి పోయింది. బాధ తెలియలేదు. నిద్రకూడా అతనికి అలాగే వుంటుంది. బాధల్నీ అరుచికరమైన సంగతుల్నీ నొక్కివేసి ఉంచుతుంది. అందరికిలాగ అతనికి నిద్ర గాఢ నిద్రాకాదు సుఖనిద్ర కాదు. ఒహారకం తిమ్మిరి లాంటిది. నిద్రలేవగానే అతనికి మనస్సు సలుపుతూన్నట్టుంటుంది.

దొడ్లోకి వచ్చి వేపపుల్ల విరిచి పళ్ళు తోముకున్నాడు. ఆ సమయంలో అతనికి జరిగిపోయిన రోజున జరిగిన ముఖ్య సంఘటన జ్ఞాపకం వచ్చింది. నాలుగేళ్ళ కొడుకు చనిపోవడమూ, తాను మోసుకుని శ్మశానానికి తీసుకుపోవడమూ, తన భార్య గుండెలు బాదుకుని ఏడ్వడమూ. ఇదంతా నిన్ననే జరిగిందా, ఇదివరలో ఎప్పుడైనా జరిగిందా అన్న అనుమానమూ వచ్చిందతనికి అతనికి జ్ఞాపకం లేకకాదు. అతనికేదేనా కష్టం వచ్చినప్పుడు అతని మనస్సంతా చిత్రంగా మొద్దుబారిపోతుంది. కాలం అనే డైమన్షన్ ఎక్కడికో తప్పుకుంటుంది. ఏమైనా అతనికి అంతగా ఏడుపు రాలేదు. అంతగా బాధ అనిపించలేదు. అంతే. ఇదీ తిమ్మిరే అనుకున్నాడు.

పళ్ళు తోముకుంటుంటే ఇలాగ ఆలోచనలు మంచు పొగలాగ ఎందుకు ముసురుతాయో అతనికి తెలీదు. వాళ్ళమ్మ చిన్నతనంలో 'దరిద్రుడా' అని తిట్టేది మరి తనకి లక్ష్మీమోహనరావు అని పేరు ఎందుకు పెట్టింది? అతనికి అమ్మమీద కోపం వచ్చింది. తనకి ఆ పేరు పెట్టినందుకు కాదు; తనకి లక్ష్మి అనే పేరుగల భార్యను వెతికితెచ్చి మెడకు కట్టినందుకు. అతను నవ్వుకున్నాడు. అతనికి ఎవరేమన్నా కోపం రాదుగాని, 'దరిద్రుడా' అంటే కోపం వచ్చేది. తల్లిని అలా పిలవ్వొద్దని కసురుకునేవాడు. దరిద్రం యాచనలో ఉంది. సోమరితనంలో ఉంది. కష్టపడే వాడికీ, అభిమానం ఉన్నవాడికి దరిద్రం ఉండదు. ఎవరూ కూడా ఉందని వేలెత్తి చూపించలేరు. అందుకే అతను దొరికిన ఉద్యోగమల్లా చేసేవాడు. అతని కెప్పుడూ టెంపరరీ ఉద్యోగాలే దొరికేవి. బియ్యం కొట్లో గుమాస్తాగా పనిచేశాడు. ఎలెక్ట్రిసిటీ ఆఫీసులో పని చేశాడు. లాటరీ టిక్కెట్లు అమ్మేవారిలో కూర్చొని మైక్ ముందు గొంతు పెట్టి 'రూపాయికి లక్ష రూపాయలు' అని కేకవేశాడు. సినిమాలో గేటు దగ్గర నిలబడ్డాడు. కిరాణా కొట్లవాళ్ళకి పద్దులు రాసిపెట్టేవాడు. ఎప్పుడూ అతని జీతం ముఖ్యావసరాలకి సగం సరిపోయేది. పై సగం అవసరాలూ ఎండిపోయి అతని భార్యకి జబ్బు రూపంలో, తనకి భయం రూపంలో, కొడుక్కి ఆకలి రూపంలో దాగి ఉండేవి.

చచ్చిపోయిన కొడుక్కి ఆకలెక్కువ. వాడస్తమానం తిండి కావాలని మారాం చేసేవాడు. వాడికి కడుపునిండా అన్నం పెట్టినా ఇంకా యిదీ అదీ కావాలనేవాడు. తోచకపోతే మట్టి తినేసేవాడు. ఒక వైద్యుడికి చూపిస్తే లివర్ పెరిగిందన్నాడు. అందుకే

పొట్ట అలా ఎత్తుగా వచ్చిందన్నాడు. పొట్ట మీద నీలం రంగు నరాలు పైకి పుబ్బి, భూగోళం మ్యాపుమీద నదుల గీతల్లా వుండేవి. వాడికి సరీగా మందివ్వక — మందిప్పించలేక, చంపేశాడన్నారు లక్ష్మిమోహనరావుని కొందరు. కాని అది అబద్ధం. ఎలాగో అలాగ డబ్బు తెచ్చి మందు లిప్పించాడు. కొట్టు వాడిని బతిమాలి కొన్ని మందులు అరువు తెచ్చాడు. ఆ జబ్బుకి ఇవి అరువు మందులని తెలిసిపోయి లోకువచేసి కాస్తయినా తగ్గలేదని అతని అనుమానం.

వాడు బతికివుంటే వాళ్ళ మేనమామ అల్లుడు పింతండ్రిలాగ తాసీల్దారయి వుండేవాడు అని భార్య లక్ష్మి ఉద్దేశం. అతనికీ అతని భార్యకీ కూడా గౌరవంగా గర్వంగా చెప్పుకోదగిన బంధువు ఈ తాసీల్దారు ఒకడే. ఆ తాసీల్దారుని వీళ్ళెప్పుడూ చూడలేదు. ఆయన వీళ్ళ నెప్పుడూ ఏ కార్యానికీ పిలవనూ లేదు. కానీ ఆ తాసిల్దారు మాత్రం ఈ భూమిమీద ఎక్కడో ఉండడం ఖాయం. లక్ష్మి కుళాయి దగ్గర ఏవో మాటల్లో "మా బంధువొకాయన తాసిల్దారు. ఆయన కే పూరు బదిలీ అయితే బాగుండును. ఈ కుళాయి నీళ్ళు ప్రత్యేకం ముందుగా నేను పట్టుకునేందుకు ఏర్పాటుచేసి వుండును. వేగలేక చస్తున్నాం ఈ అలగా జనంలో—" అంటుండేది.

అలగా జనంలో తానూ ఒకర్తెనని లక్ష్మికి తెలియలేదు. అయితే లక్ష్మి నమ్మకాలూ ఆశలూ పెట్టుకున్న మనిషి. తన భర్తకి ఏ నాలుగువందల ఉద్యోగమో, ఏ లాటరీ ఫస్టుప్రైజో ఏదో ఒకటి అనతి దూరంలో రెడీగా వుందని అనకుంటుంది. ఒక మేడ, ఒక మంచికారు, రాళ్ళ నెక్లెసూ ఆవిడ కనీసపు కోర్కెలు. కాని లక్ష్మిమోహనరావుకి ఏనాడూ పెద్ద ఆశలు లేవు. అతనికి చిన్నచిన్న సరదాలు వుండేవి. చిన్నతనంలో అతను పెద్దవాణ్ణయిపోవాలనుకునేవాడు. చిత్రం ఏమంటే నిజంగా కొన్నేళ్ళకి పెద్దవాడయి పోయాడు. నిజానికి అతనికి తీరిన కోరిక యిదొక్కటే. చిన్నప్పుడు కసరత్తు చేసి 'గామా'లా తయారవాలనుకునే వాడు. దానికి బాదంపప్పు, కోడిగుడ్డూ మొదలైన పుష్టికరమైన అహారం తినాలనేవారు. బాదంపప్పు సమృద్ధిగా సంపాదించుకో గలిగిననాడు కసరత్ ప్రారంభం చేద్దా మనుకోవడం వల్లనయీ నాటికీ ఆ కోరిక నెరవేరలేదు. సర్కస్ అంటే అతనికి యిష్టం. నల్లకోటు వేసుకుని పొడుగాటి కమ్చీని చప్పుడు చేస్తూ గుర్రాల్ని గుండ్రంగా పరుగెత్తించే వాడంటే అతనికి భయం, గౌరవం, అభిమానము కూడా. అంత వాడవాలని ఉండేది. తన ఇంటి పెరట్లోకి వచ్చే పోయే రెండు మూడు చచ్చు కుక్కలికి మెడకి నవారు పట్టీ కట్టి వెదురు పుల్లలు ఎత్తుగా అడ్డం పెట్టి వాటిని దుమకమనేవాడు. అవి మొరిగేవి, పారేవి. కరవబోయేవి. వాటిని తన చాంతాడు కమ్చీతో చావకొట్టేవాడు. అవి వెల్లకిలా పడుకుని భోయమని ఏడ్చేవి. ఇలాగ అతనికి చిన్నచిన్న సరదాలే ఉండేవి. ఆ రోజుల్లో అతను లేనివాడని ఎవరూ అనుకునేవారు కారు. అతనికి కూడా అనిపించేది కాదు. అతని తండ్రి చేసేది గుమాస్తా ఉద్యోగమైనా తెలివిగా, సులువుగా లంచాలు పట్టగలిగినవాడవడంవల్ల ఇంట్లో ఏ ఇబ్బందీ ఉండేది కాదు. లక్ష్మిమోహనరావుకి తిరుతిండికీ, సినిమాలకీ లోటు ఉండేది కాదు.

అన్నింటికన్నా అతనికో సరదా ఉన్నట్టుగానే ఉండిపోయింది. అతను పదో క్లాసు చదువుతూన్నప్పుడు శ్రీరామ నవమి ఉత్సవాల పందిట్లోకి వెళ్ళాడు. అక్కడ మంచి మజాగా మేజువాణీ జరుగుతోంది. పళ్ళెత్తుగా ఉన్న దేవత్తో మేళం కడుతోంది. 'ఛా' అనుకున్నాడు లక్ష్మి మోహనరావు ఆమెను చూసి. కాని ఇంతలో రసజ్ఞుడయిన ఒక కాంగ్రెస్ ప్లస్ కండువా ఆసామీ ఫిడేలు వాయించే వాడిని పిలిచి చెవిలో ఏదో చెప్పాడు. పళ్ళెత్తు ఆవిడ గజ్జెలు విప్పి ఇంకో సన్నగా నాజూకుగా ఉన్న ఎర్రని పిల్లకిచ్చింది. ఆ పిల్ల కళ్ళు బాగున్నాయి. బెంగగా వున్నాయి. చిన్నగా, జాలిగా నవ్వి ముందుకు వచ్చి '[illegible]రూపు తెల్లవారె' అని అభినయం ప్రారంభించింది. లక్ష్మిమోహనరావుకి సరదా వేసింది. ఆ కళ్ళనీ, బుగ్గల్నీ ముద్దెట్టుకోవా లనుకున్నాడు.

తర్వాత పెద్దవాడైన కొలదీ భోగం వాళ్ళంటే ఏమిటో, ఎందుకో తెలిసిపోయింది. రాజమండ్రీ మెరక వీధిలో వీళ్ళు వుంటారని తెలిసింది. వాళ్ళొక మేలిరకం 'హాయిని' ఇస్తారనీ బతికున్నవాడెవడైనా ఒకసారి ఆ హాయిని పొంది తీరాలని విజ్ఞులైన మిత్రులు కొందరతనికి చెప్పారు. కాని వాళ్ళు ఒక ఇబ్బందైన మాటకూడా చెప్పారు. వాళ్ళకి డబ్బూ, నగలూ మొదలైనవి ఇస్తేనే రానిస్తారనీ, లేందే గడప తొక్కనివ్వరనీ చెప్పారు.

ఈ షరతు మాత్రం అతనికేమీ బాగా లేదు. ఈ సరదా క్రమక్రమంగా అతనిలో అడుగున పడిపోయింది. సంఘానికి వీళ్ళు చీడ పురుగులనీ, తప్పనీ, అవినీతి అనీ అందరూ అనడంవల్ల కొంత అతనూ నమ్మాడు. స్వంతవూళ్ళో మేజువాణీ చూడడానికి సిగ్గువేసినా పొరుగూళ్ళకి వెళ్ళినప్పుడు బెదురుగా మోతాదుగా చూసి సంతృప్తి పడేవాడు.

మొహం కడుక్కుని యింట్లోకి వచ్చాడు. అతనికేదో జైల్లో వున్నట్టనిపించింది. అసలీమధ్య అతనికి యింట్లో పట్టుమని పది నిమిషాలు ఉండడమే కష్టంగావుంది. కొడుకు బతికున్నప్పుడు అతనికి కొడుకుబతికున్నట్టే అనిపించేదికాదు. కానిఇప్పుడు కొడుకు లేడని ప్రతీవస్తువూ సాక్ష్యం యిస్తోన్నట్టు వుంది. తన భార్య నిద్ర లేవకుండానే అతనికి వెళ్ళిపోవాలనిపించింది. పుత్రశోకంతో ఉన్న ఆమెని ఓదార్చడం చాలా కష్టమైన పని అనిపించింది. పక్కింటావిడ నిన్నవచ్చి కష్టంలో ఆదుకుంది. మళ్ళీ యీరోజు ఉదయమే తనభార్య నావిడకి వదిలెయ్యడం మంచిదనుకున్నాడు. వీధి తలుపు చప్పుడు కాకుండా తెరచి గుమ్మం దాటబోతుంటే అతనికి క్రితం రోజున లక్ష్మి మెళ్లో మంగళసూత్రాలు తీసి పిల్లాడికి మందులూ, బియ్యమూ తీసుకురమ్మని చెప్పడం జ్ఞాపకం వచ్చింది. వెనక్కి వచ్చి అల్మారులో మూలగా కాగితం పొట్లంలో కట్టిన మంగళసూత్రాలు తీసి జేబులో వేసుకున్నాడు. నిన్న వీటి అవసరం లేకుండానే కుర్రవాడికి ప్రాణంమీదికి రావడంతో తాకట్టు పెట్టవల్సిన అవసరం లేకపోయింది. ఈ రోజున డబ్బు తెచ్చుకోవల్సిన అవసరం ఉంది. లక్ష్మి చాపమీద సగం, నేలమీద సగం

వడుకుని విడ్రిపోతోంది. ఆమె నిప్పసెగకి ఎండి ముడుతపడిన పాత కాగితంలా వుంది. ఒక్కసారి ఆమెను చూచి గబగబా వీధిలోకి వెళ్ళిపోయాడు.

లక్ష్మీమోహనరావు వీధిలో వచ్చి నడవటం మొదలుపెట్టాడు. అతనికొక గమ్యం లేదు. ఇంటికి తిరిగి వెళకుండా చీకటి పడేవరకూ పొద్దుపుచ్చడమే అతని ప్రస్తుతాశయం. ఎప్పుడో ఒప్పుడు మంగళసూత్రాన్ని తాకట్టు పెట్టవచ్చును. ఒక వీధినుంచి ఇంకొక వీధిలోకి ఒక సందులోంచి ఇంకొక సందులోకి కూడా సాగా నడుస్తున్నాడు. నడకడంలో. ఇటూ అటూ కొట్లనీ, ఇళ్ళనీ, మనుష్యులనీ చూస్తుంటే అతని కొక విశ్రాంతి లభించినట్టుగా వుంది. ఒళ్ళూ మనస్సూ ఏదో తేలికైపోయినట్టుగా బరువు దిగిపోయినట్టుగా వుంది. తాను స్వేచ్ఛగా విడిగా తిరగడానికి ఇంత పెద్ద ఊరు ఏర్పడి ఉండటం ఏదో దైవసంకల్పంలాగా అనిపించింది. రాజమండ్రి ప్రజలందరినీ పిలిచి ఒక్కసారి అభినందించాలనిపించింది. ఇంత మంది జనాలో ఎవరికీ తనెవరో కౌడు [illegible] పోయినట్టూ తెలియదు. తెలుసుకోలేరు. తెలుసుకోవాల్సిన అవసరమూ లేదు. జనప్రవాహంలో తానొక బిందువు మాత్రమే. నడవగా నడవగా ఆకలి వేసింది. జేబులో ఒక రూపాయి కూడా వుంది. హోటల్‌కి వెళ్ళి ఇడ్లెన్లు తిని కాఫీ తాగి మిఠాయి కిళ్ళీ వేసుకుని నడక ప్రారంభించాడు. ఎదురుగా ఎవడో మన్నగా క్రాపింగ్ దువ్వుకుని ఒక లుంగీదారు ఇతన్ని చూసి ఇకిలిస్తూ నవ్వాడు. గబుక్కున లక్ష్మీమోహనరావుకి జ్ఞాపకం వచ్చింది తాను తల దువ్వుకోలేదనీ బట్టలు మార్చలేదనీ, పోనీలె అనుకున్నాడు. ఒక దేవాలయం దగ్గర ఎందరో [illegible] బట్టలతో దేవుడికి మొక్కుతున్నారు. అతను కూడా చేతులెత్తి నమస్కరించాడు. ఒకావిడ చాలా ఖరీదైన పట్టుచీరా, మెడకీ చేతులకీ కొన్నివందల తులాల బంగారమూ, [illegible]వైన కళేబరంతో వెనకాల [illegible] దూ పరిచారికా వెంటరా దేవాలయంలోకి వెళుతుంటే చూసి నవ్వుకున్నాడు. [illegible] ఆవిడని చూసి దేవుడు నాలుగు [illegible]గులు ముందుకువేసి 'రండి మహాలక్ష్మమ్మగారూ! దయచేయండి. మీలాంటివాళ్ళు అప్పుడప్పుడైనా వస్తూండా!' అంటాడేమో అని కాస్సేపు నిలబడి చూశాడు. అక్కణ్ణుంచి సినిమా పోస్టర్లు వరసగా చూస్తూ చదువుతూ యిన్నీసుపేట వరకూ వెళ్ళాడు. ఒకచోట రోడ్డుకి పక్కగా కాళీజాగాలో ఎవడో గారడీవాడు తన విద్యని ప్రదర్శిస్తున్నాడు.

జనం గుండ్రంగా మూగి ఉన్నారు. లక్ష్మీమోహనరావు వాళ్ళల్లోకి చొచ్చుకుపోయాడు. సర్కస్‌లాగ గారడీ అన్నా అతనికి యిష్టం. గారడీవాడు తురకాన్నీ తెలుగునీ పసందైన పాళ్ళల్లో కలిపి పంచిపెడుతున్నాడు. కోడిగుడ్డుని ఒక బుట్టతో

మూసి కుక్కపిల్లని చేస్తానంటున్నాడు వాడు. తనకి గారడీవస్తే దాన్ని మేకపిల్లని చేసి గారడీవాణ్ణి ఏడిపించవచ్చు ననుకున్నాడు. గారడీవాడి కూతురు డబు లడుగుతోంది. దానిగడ్డంమీద మచ్చ ముద్దొస్తూందనుకున్నాడు జేబులోంచి పావలా తీసి దానికిచ్చేశాడు. పక్కవాడు అణా యే యిచ్చాడు. వాడిని తిరస్కారంగా గర్వంగా చూశాడు.

సూర్యుడు నడినెత్తికి వచ్చాడు. ఎండ చుర్రుమంటోంది. మళ్ళీ ఆకలేసింది లక్ష్మీ మోహనరావుకి. సత్రంవేపు బయలుదేరాడు. సత్రం ముందు ఎవడో బొమ్మలున్న గుడ్డ నేలమీద పరచి 'కాయ్ రాజా కాయ్' అంటున్నాడు. సర్కస్ జ్ఞాపకం వచ్చింది లక్ష్మీ మోహనరావుకి గుర్రాలంటే అతనికి ఇష్టం. గుర్రంమీద బేడ కాసేడు. పావలా వచ్చింది. మళ్ళీ రెండోసారి పావలా, బేడ కలిపి కాశాడు. పోయింది. పక్కన నవాబు.

'ఏం నవ్వుతావ్' అన్నాడు లాటరీవాడు.

'ఈ గుర్రం నిజం గుర్రం కాదు' అన్నాడు ల॥ మో॥ రావు.

'ఊరుకోవయ్యా. ఇది ఫస్టు క్లాసు గుర్రం. చూడు. ఈ ఏనుగుని. మైసూరు మారాజా దీన్నే ఎక్కి ఊరేగేవాడు. కాయ్ రాజా కాయ్' అన్నాడు లాటరీవాడు.

'నే కాయను' అన్నాడు ల॥ మో॥ రావు.

'ఏం - ఎందుకు కాయవ్? నా నిజాయతీ అయిన లాటరీ' అన్నాడు లాటరీ వాడు.

'ఎందుకో చెప్పనా' అని అడిగాడు ల॥ మో॥ రావు.

'చెప్పయ్యా చెప్పు. ఏదేనా మోసం ఉందని రుజూచేస్తే పది రూపాయలు నీకు ఈనాం' అన్నాడు కోపంతో లాటరీవాడు.

"అయితే చెప్తాను విను. నా దగ్గర డబ్బు లేదు, నే నాడను" అని లేచిపోయాడు లక్ష్మీ మోహనరావు. అందరూ గొల్లుమని నవ్వారు. లాటరీవాడు పెద్ద అవమానంగా తలచి "కలేజా వుంటే కాయండి. రూపాయకి రెండు రూపాయలు. ఊరికే చూస్తే అదురుష్టం రాదు మొగాలకి" అన్నాడు.

లక్ష్మీమోహనరావు సత్రంలోనికి వెళ్లాడు. సత్రం గుమాస్తా ఇతన్ని ఎరుగును. బీడీ పొగ పైకి వదిలి "ఏమయ్యోయ్ కులాసానా కనపడ్డం మానివేశావ్" అన్నాడు.

"ఎదీ లేవుంటే ఒకటియ్" అన్నాడు రావు.

"అరె నీ కలవాటు లేదుగా?"

"చేసుకున్నానులే" అంటూ బీడీ తీసుకుని అంటించాడు లక్ష్మీమోహనరావు. అతనికి బీడీ అలవాటు లేదు. కాని ఈవేళ అతనికి ప్రతి పనీ చేసేందుకు స్వతంత్రం వచ్చినట్లుగా వుంది.

"కులాసే యేనా? ఏంటి ఇలా వచ్చావ్" అన్నాడు గుమాస్తా.

"ఆఁ. ఇలాగ పనిమీద వెళుతున్నాను. ఏదేనా మంచం వుంటే పడెయ్యి. కాసేపు నడుం వాల్చుతాను" అన్నాడు రావు.

గుమాస్తా ఖాళీ గది ఒకటి చూపించాడు. బీడీ కాలుస్తూ ఉక్కిరిబిక్కిరవుతూ దగుతూ మంచంమీద పడుకుని లక్ష్మీమోహనరావు రకరకాల ఆలోచనల్ని తరుముతున్నాడు. అలసిపోయిన అతనికి తెలీకుండా నిద్ర పట్టింది.

సాయంత్రం ఆరు దాటాక గుమాస్తా లేపేవరకూ అతనికి మెలకువ రాలేదు. మెలకువ వచ్చాక అతను చాలాసేపు తికమక పడ్డాడు తనక్కడ ఎందుకున్నదీ తెలియక. కొంతసేపటికి అతన్ని అతను గుర్తించడానికి వీలయింది. గుమాస్తాకి థాంక్స్ చెప్పి ఇన్నీసుపేట గోదావరి ఒడ్డుకి వెళ్ళి మొహం కడుక్కుని మెట్లమీద కూర్చున్నాడు. నిర్మలంగా చల్లగా పారుతున్న గోదావరి నుంచి అతను చటుక్కున ఏకాకిలా ఫీలయాడు. క్రమ్ముకుంటున్న చీకటిలోకి దిగులుగా చూస్తూ కూర్చున్నాడు. అతనికి చిన్ననాటి రోజులు జ్ఞాపకం వచ్చాయి. పెట్టనముల్తో పాట్లాడే తండ్రీ, తులసి కోటకి రోజూ పూజ చేసే తల్లీ, కోడిల కొట్టూ, సర్కసూ, తెలుగు మేష్టారూ, శ్రీరామ నవమి ఉత్సవాలూ.... అతనికి లోపల్లోపల దాగి ఉన్న కోరిక ఒక్కసారి బయట పడింది. ఒక్క రాత్రి అయినా భోగందానితో అనుభ

వించాలని ఉబలాటపడిపోయింది అతని మనస్సు: పుష్పలత అందంగా వుంటుందనీ బాగా అభినయిస్తుందనీ అంటారు. ఓసారి మొరక వీధిలో వెళుతూంటే పుష్పలత మేడని చూపించారు మిత్రులు. ఈవాళ ఎలాగయినా తాకట్టు పెట్టటానికి సైమయిపోయింది రేపటి సంగతి రేపు చూసుకోవచ్చు ననిపించింది. మొరక వీధిలో మేడ వుంది. ఇంకేం అనుకున్నాడు. లేచి బయల్దేరాడు.

విద్యుద్దీపాల కాంతిలో రాజమంద్రి సందులు చవకరకం ఆడదానిలా మెరుస్తున్నాయి. తికమకగా ఉన్న జుట్టుతో మాసిన చొక్కాతో తిన్నగా పుష్పలత మేడ గుమ్మం ముందు నిలబడ్డాడు. ఏం చెయ్యాలో ఎలా పిలవాలో అతనికి సరీగ్గా తెలియదు. దగ్గాడు. కొంతసేపయాక మళ్ళీ దగ్గాడు. చివరికి "ఏమండీ" అని పిలిచాడు. అతనికి సిగ్గుగా భయంగా వుంది. ఇంతలో ఓ గళ్ళ చీర కట్టుకున్న యాభై ఏళ్ళ స్త్రీ వచ్చి "ఏం కావాలి?" అంది జుట్టు పళ్ళుబడి ఆమె తల వెంట్రుకలు అక్కడక్కడ కనిపిస్తూ అసహ్యంగా వుంది.

"ఈ మేడలో పుష్పలత వుందా?" అన్నాడు బెరుగ్గా.

"ఆఁ వుంది. ఎవరేనా పంపించారా నిన్ను?"

"కాదు. నాకే కావాలి,"

"నీకా!" ఆమె విరగబడి నవ్వింది. నవ్వినప్పుడు గొగ్గి పళ్ళు కన్పిస్తున్నాయి.

"నా దగ్గర అరకాసు బంగారం వుంది" అన్నాడు ధీమాగా.

ఆమె ఎగాదిగా చూసి. 'ఆగు కనుక్కుని చెపుతాను' అని లోపలికి వెళ్ళి కొంతసేపటికి తిరిగివచ్చి 'రాత్రి తొమ్మిది దాటాక రండి' అంది.

లక్ష్మీమోహనరావు ఉత్సాహంగా బజారు వైపు నడిచి ఒక క్షౌరశాలలోకి వెళ్ళాడు. అక్కడ ఎవరూ లేరు, యజమాని తప్ప.

'ఏంసార్ క్రాఫ్ వెయ్యమంటారా?' అన్నాడువాడు.

'కాదు కొంచెం తలకి నూనెరాసిపెట్టాలి. పౌడరుకూడా కావాలి. డబ్బులు తీసుకు

రాలేదు. ఎప్పుడేనా యి టు ... ప్పుడు యిస్తాను?" అన్నాడు లక్ష్మీమోహనరావు ప్రాధేయ స్వరంతో. కాలాడిన యితన్ని నిదానించి చూచి 'ఏంగి...కీ ప ... లూ అన్నాడు.

'ఏముంది '

'పిల్లేదేనా దొరికిందా ?'

ఆశ్చర్యంతో లక్ష్మీమోహన ... పుసికెలా తెలిసింది' అన్నాడు. 'ఒన్ ... వయి వం ఇట్టే పసికట్టగలను. అ న భ వం! అంతే! అనుభవం. నిన్ను చూ ... గానే అను కున్నాను. ఈ దెవడో నాసిరకం ... లా బూ అని' అన్నాడు కొట్టువాడు.

ఇలా లోకువ చేసి మాట్లాడడ ... కష్టమని పించింది లక్ష్మీమోహనరావుకి. ... యినా చేసేది లేదు. తల దువ్వుకుని ... రాసు కుని తొమ్మిదయేవరకు అక్క ... ఒక బల్ల మీదకూర్చున్నాడు. ఒళ్ళంతా ... గా ఉంది. ఒకపక్కన చెయ్యకూడని పని ... చేస్తూ న్నట్టు వుంది. అంతలోనే ... మీద తిరుగుబాటు చేస్తోన్న ... గా గర్వంగా అనిపించింది. తన ఒ ... కోరిక ఎందుకు తీర్చుకోకూడదు? ఎవరు అడ్డుపెడ తారు? అతనిలో తెలియని సంతోషం వ్యాపించింది.

ఇదివరకు వెళ్ళిన మెట్ల ... మీద దగ్గ రకు వెళ్ళాడు. ఇందాక ... దగ్గర కూర్చొని కాళ్ళకి తైలం రాసుకుం టోంది. ఇతన్ని చూసి "ఆ మెట్లె ... పైకి వెళ్ళు. అక్కడుంటుంది" అంది. ... ప్రయోగానికి ఒళ్ళు మండింది. ... చూచి మెట్లెక్కాడు. ... పట్టగోడ వామకుని విలాసంగా ... యువతి. పొడుగాటి వాల్జడ మధ్య ... పువ్వు ఉంది. మెళ్ళో ... చేప గొలుసు వున్నాయి. రొమ్ములు ఎత్తుగా ఉన్నాయి. పౌడరు పూసిన మొహ ... చేతులు చామనఛాయ రంగు ... దర్శంగా ఉన్నాయి.

ఇతన్ని చూసి నవ్వుతూ 'రా ...' అంది ఆమె. ఆమె వెనకాలే గదిలోకి ... ళ్ళాడు.

గది ... పందిరి పట్టిమంచం, ఒక సోఫా ... ఒక డ్రాయరూ ఇరుకుగా సర్ది ఉన్నాయి. పరుపులమీద మొఖమల్ పరచి ఉంది. ... యరుమీద మిఠాయిలూ, అంటి పళ్ళూ ... మర చెంబూ, టేబిలు ఫానూ ఉన్నాయి. గోడమీద వెంకటేశ్వరుడి పటా నికి ఇటూ అటూ సినీ తారల బొమ్మలూ, ... వున్నాయి. ఓ పక్కగా ఉన్న ... కి మూసేసి ఉంది. గదిలోకి వెళ్ళగానే లక్ష్మీమోహనరావుకి నిలవ ఉన్న గాలి ... ఒక రకం ముదురు సెంటు వాసన ... సి గమత్తుగా ఉంది.

... కాంతిలో ఆమెను తదే కంగా ... స్తూ నిలబడ్డాడు. ఆమె నవ్వి "అలా ... స్తున్నారేం, బావులేనా?" అంటూ దగ్గర ... చెంపల్ని తాకి సోఫాలో ... ంది. అతనికి వొళ్ళు పులక రించింది. ఆమె అంత అందంగా కనబడ లేదు. ... నా ఆమె చొరవలో, చనువులో ఉద్రేకప ... గుణం ఉంది.

... పరీక్షగా చూస్తోందని తెలుసుకుని "మీ ... పుష్పలతేనా?" అని అడిగాడు.

... నవ్వి ఆమె అతని పక్కగా కూర్చొని "ఇలాంటి చోటుకి రావటం మీకు కొత్తా ... ది.

...

"... "మీరు" అనిగౌరవిస్తున్నారేం"

"... గౌరవించకూడదా?"

"... " అని కళ్ళు కుంచించి ... గొంతెంవొదిగి "మీది యీవూరు కాదా ..." అడిగింది.

"... " అబద్ధమాడాడు లక్ష్మీమోహన రావు.

"మరి ఏవూరు?"

"... పురం"

"ఏం ... స్తోంటారు?"

"వ్యవసాయం—అక్కడ నాకు భూము లున్నాయి" ధైర్యంగా అనేశాడు.

ఆమె ... వంగా చూచి మళ్ళీ నవ్వుతూ "యీనాం ... ర్లన్నమాట. ఏ మాత్రం కమ తం వుంది" అంది.

"యాభై యెకరాలు—" తనే లోకువ పడేస్తుందేమోనని నిచ్చెన మెట్లెక్కి పోతున్నాడు లక్ష్మీమోహనరావు.

"మరి ఈ మాసిన బట్టలూ వేషమూ— ఇలాగే వస్తారా మా దగ్గరకి? అయ్యోరామ" అని చెంగు నోటికి అడ్డం పెట్టుకుని నవ్వు తోంది.

"పెట్టె బెడ్డి గూ పోయాయి వస్తోంటే. ఈ వూర్లో పస్తుంది మరి! ఏంచెయ్యను" కంగారు పడ్డాడు లక్ష్మీమోహనరావు.

"ఉహూం—" ఆమె ఏదో ఆలోచిస్తున్నట్టు వుంది.

"పుష్పలతంటే మావైపు మంచిపేరు."

"నేను పుష్పలతని కాను."

"మరి నువ్వు...."

"నన్ను పాప అంటారు, పుష్పలత మా అక్కయ్య. ఓ లక్షాధికారి మా అక్కయ్యను సొంతంగా ఉంచేసుకున్నాడు."

"ఓహో!" అన్నాడు లక్ష్మీమోహన రావు. పోనీ ఇదైతేనేం దాని చెల్లెలే కదా అని సమాధానపడ్డుతున్నాడు.

"నన్నుకూడా మీరు తీసుకుపోయి ఉంచు కోరాదూ?" చిలిపిగా నవ్వుతూ అడిగింది.

"నేనా — ఎక్కడ ఉంచుకోవటం? ఎలాగ?" తడబడుతూ అన్నాడు లక్ష్మీ మోహనరావు.

ఆమె ఏదో పసిగట్టినట్టు "ఛోంచేశారా" అంది.

"లేదు."

"ఏం?"

అతను జవాబివ్వలేదు. ఎందుకో అతని మనసంతా కలతపడి పోయింది. అతనికి కొడుకుని శ్మశానానికి మోసుకుపోవడం జ్ఞాపకం వచ్చింది.

"మరి బంగారం ఏదీ?" అడిగిందామె.

"బంగారం ఏమిటి?" అన్నాడతను.

"మా పిన్ని చెప్పింది అరకాసు బంగారం ఉందని."

"ఓహో అదా - ఓహో మర్చిపోయా" అని జేబులోంచి మంగళసూత్రాలు పొట్లం తీసి ఆమె కిచ్చాడు.

"బలేవారే మీరు. ఇంతవరకూ ఇవ్వకుండా నన్నాడిస్తున్నారా" అంటూ ఆమె పొట్లం విప్పి చూచింది. పసుపు తాడుకి మంగళసూత్రాలు కట్టబడి ఉన్నాయి. అప్రయత్నంగా ఆమె "సరే!" అంది. ఆమె చెక్కిళ్ళలోంచి రక్తం దిగిపోయింది. సందేహంగా అతనికేసి చూచింది.

"అంకాసు ఉండదనా నీ సందేహం" అని అడిగా డతను.

"ఉంటయ్యేమోలే—" ఆమె పొట్లం కట్టి చేత్తో పట్టుకుని "కొంచెం మిఠాయి తినండి. ఇప్పుడే వస్తాను" అని గదిలోంచి వెళ్ళిపోయింది.

అతనికి ఉత్సాహం తగ్గిపోతూన్నట్టని పించింది. మధ్యాహ్నం భోజనం లేని కారణాన ఏమో అనుకున్నాడు. మంచి కలాకీదే ఈ పాప. తనని లేనివాడని కనిపెట్టేసిందా. అయితేనేం, బంగారం ఇచ్చాంగా, ఇంకేం అనుకున్నాడు. టేబుల్ మీద పళ్ళెంలో మిఠాయి తీసుకుని తాపీగా తిన్నాడు. కిందనుంచి ఏవో కేకలు వినిపిస్తున్నాయి. పాప ఎవరిమీదో - బహుశా ఆ గొగ్గిపళ్ళ పిన్నిని తిడుతోందేమో అనుకున్నాడు. రెండు చక్కెరకేళీ అరటిపండ్లు వొల్చుకుని తిన్నాడు. క్రమంగా అతనికి బలం వచ్చింది. దాంతో అతనిమీద అతనికి నమ్మకం కలిగింది. ఇందాకటినుంచీ నీరసం వల్ల కాబోలు అలా బెదురుగా న్నానని అనుకున్నాడు. ఇప్పుడు చూడమను తన పవర్. తనూ చమత్కారంగా మాట్లాడగలడు. పాపచేత జావళీ అభినయింప చెయ్యాలి. 'తూపూపు తెలవారె' అంటే అతనికి ఇష్టం. మరచెంబు తీసి నీళ్ళుతాగి తేన్చాడు. రాబోయే సుఖాన్ని తలచుకుంటుంటే అతనికి వొళ్ళు మళ్ళీ పులకరించింది. లేచి మళ్ళీ మంచంమీద పడుకున్నాడు. చిరునవ్వు నవ్వుకున్నాడు తృప్తిగా.

గదిలోకి గొగ్గిపళ్ళావిడ వచ్చింది. ఇదొచ్చిందేమిటీ అని కంగారు పడ్డాడు లక్ష్మీమోహనరావు. 'లేలే పంతులూ మంచంమీద దొర్లాగ పడుకున్నావు కానీ' అంది వెటకారంగా ఆవిడ.

"ఏం"

"ఇనస్పెట్టరొస్తన్నాడు, కబురొచ్చింది. యెల్లుబాబూ నువెల్లిపో—"

"ఎక్కడికి వెళ్ళను?" కోపం వచ్చింది లక్ష్మీ మోహనరావుకి. "నేనెందుకువెళ్ళాలి" అన్నాడు.

"సాల్లే—ఇనస్పెట్టరొస్తే నిన్నూ నన్నూ జెయిల్లోకి తోస్తాడు. దయచెయ్యి పంతులూ ఇదిగో నీ బంగారం—" ఆమె పొట్లం మీదికి విసిరింది.

"పాప ఏదీ ఇలా రమ్మను" మెల్లగా అడిగాడు రావు.

"పాపే చెప్పింది నిన్ను పంపించెయ్యమని. నడు నడు ఊఁ" అంది.

కోపంతో పొట్లం తీసికొని లక్ష్మీమోహనరావు గబగబా కిందికి దిగాడు. ఇటూ అటూ చూశాడు. గుమ్మం పక్కగా పాప నుంచుని వుంది.

"నన్ను పొమ్మన్నావేం—వాడెవడు ఆ ఇనస్పెక్టరు, నాకేం భయం?" అన్నాడు గట్టిగా.

పాప నవ్వి "కోప్పడకు పంతులూ. మళ్ళీ ఎప్పుడైనా రావొచ్చుగానిలే, నా మాట విని వెళ్ళు."

"ఏం?"

ఇదిగో— ఈ పది రూపాయలూ దగ్గరుంచుకో. నాకూ తెలుసు కష్టం ఏమిటో."

ఎందుకో ఏ అవ్యక్త స్మృతివల్లనో చటుక్కున అతని కోపం పోయి సిగ్గుతో అవమానంతో ఆమెమీద తనకి జాలితో బలహీనుడైపోయాడు లక్ష్మీమోహనరావు. ఆమె జేబులో పదిరూపాయలు పెడుతూంటే తోసివేయాలనుకున్నాడు కాని, అతని నరాలూ, ఇంద్రియాలూ స్తంభించిపోయాయి. అలాగే నుంచునిపోయాడు. కోపంగా కేకవేద్దామనుకున్నాడు. కాని మాట రావడంలేదు.

"వెళ్ళు పంతులూ" - పాప జాలిగా చూసి అంది.

"లక్ష్మీమోహనరావు జేబులోంచి నోటు తీసి ఆమెమీదకు విసిరివేశాడు. ఒళ్ళంతా అవమానంతో దహించుకుపోతోంది. నిర్జనంగా ఉన్న రాజమండ్రీ రోడ్లమీద నడచిపోతున్నాడు. లక్ష్మివారంపేట, తుమ్మలావ గడచిపోయాడు పాప జాలిగా చూడడం అతనికి మరీ మరీ గుర్తుకు వస్తోంది.

తను దరిద్రుడని తెలిసిపోయింది. తన శక్తి అంతా ఈ ప్రమాదం రాకుండా ధారపోసినా లాభం లేకపోయింది. తనకి వ్యభిచరించే అర్హత కూడా లేదు. ఎంత దూరం ఆ చీకట్లో అలా నడిచాడో తెలియదు. కాని అతను తనకి తెలియకుండానే తన ఇంటికి వెళ్ళాడు. అతని ఒంట్లోంచి సత్తువంతా ఎవరో తోడేసినట్లయింది. కాళ్ళు వణికాయి. తన ఇంటి మెట్లమీద చతికిలపడ్డాడు. మొహం చేతులతో కప్పుకున్నాడు. అతని గొంతునుంచి మూలుగు హీనస్వరంతో బయటికి వచ్చింది.

ఇంటి తలుపు తెంచి భాగ్యలక్ష్మి తొంగి చూచింది. "ఇంతదాకా ఎక్కడెక్కడున్నారు? రండి లోపలికి - అలా బెంగపడిపోతే ఎలాగ" అంటూ అతని చేయి పట్టుకుని లోపలికి తీసుకువెళ్ళింది.

"మీరు కూడా ఏమయ్యారో అని భయంతో చస్తున్నాను. వచ్చిన కొడుకు వెళ్లాడు. మీరు కూడా...." ఆమె కంఠం రుద్ధమయింది.

"పడుకోండి ఇలాగ" అంటూ అతన్ని మంచంమీద పడుకోబెట్టింది.

లక్ష్మీమోహనరావు కళ్ళు మూసుకొని పడుకున్నాడు కనుకొలకల నుంచి కన్నీటి బిందువులు రాలుతున్నాయి. లక్ష్మి అతని కళ్ళు తుడిచి "కాస్త విశ్రాంతి తీసుకోండి" అని తన కళ్ళు తుడుచుకుంది. లక్ష్మీమోహనరావుకి కాస్సేపటికి నిద్ర పట్టింది.

***